నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
I పోటీపరీక్షల ప్రత్యేకం
మంగళవారం 3 అక్టోబర్ 2023
నిపుణ
నమస్తే తెలంగాణ
Telangana Today

# అందరం ఉద్యమిద్దాం.. దేశాన్ని విముక్తం చేద్దాం

## రెండో ప్రపంచ యుద్ధం(1939-1945)

**హిట్లర్ నేతృత్వంలోని నాజీ పార్టీ ప్రపంచమంతటినీ తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా దేశాలపై యుద్ధం ప్రకటించింది.**

మిత్రకూటమి : ఇంగ్లండ్, ఫ్రాన్స్, రష్యా వీటికి తోడు అమెరికా చేరింది. జర్మనీకి జపాన్, ఇటలీ దేశాలు మద్దతు ఇచ్చాయి.


- మానవ చరిత్రలోనే అతి దారుణమైన రెండో ప్రపంచ యుద్ధం 1939లో ప్రారంభమై 1945లో రష్యా సైన్యాలు బెర్లిన్‌ను ఆక్రమించుకోవడంతో చివరి దశకు వచ్చింది.
- 1945లో అమెరికా జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అణుబాంబులు వేయడంతో రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది.
- 2వ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటన్ ప్రధానమంత్రి – విన్‌స్టన్ చర్చిల్
- భారతదేశ ప్రజలను, సంపదను 2వ ప్రపంచ యుద్ధానికి ఉపయోగించుకోవాలని బ్రిటన్ అనుకుంది.
- యుద్ధంలో మద్దతుకు బదులుగా భారతదేశానికి స్వయం పాలనా అధికారాన్ని ఇవ్వాలని కాంగ్రెస్ కోరింది.

## క్విట్ ఇండియా ఉద్యమం(1942)

- 1942 ఆగస్టు 8న బొంబాయిలో జరిగిన ఐ.ఎస్.సి సమావేశంలో ''భారతదేశంలో బ్రిటిషు పాలన వెంటనే అంతం కావాలని'' తీర్మానించారు.
- క్రిప్స్ దౌత్యం విఫలం తర్వాత బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించాడు.
- గాంధీ ప్రారంభించిన మూడో ఉద్యమం– క్విట్ ఇండియా ఉద్యమం
- 'క్విట్ ఇండియా' తీర్మానం చేసిన తర్వాత దేశ ప్రజలను ఉద్దేశించి గాంధీజీ విలువైన సందేశమిచ్చాడు.

**గాంధీజీ ఉపన్యాసం :** ఈ క్షణం నుంచి ప్రతి ఒక్కరు తమను తాము స్వతంత్రులుగా పరిగణించాలి.

- స్వతంత్రులైనట్లు వ్యవహరించాలి. సంపూర్ణ స్వాతంత్ర్యం తప్పించి మరి దేనికి నేను సిద్ధంగా లేను. అందరం ఉద్యమించి భారత దేశాన్ని విముక్తం చేద్దాం లేదా ఆ ప్రయత్నంలో చనిపోదాం అని పిలుపునిచ్చారు.
- 1942, ఆగస్టు 9న గాంధీ, పటేల్, నెహ్రూ, మౌలానా ఆజాద్, ఆచార్య కృపలాని, రాజేంద్రప్రసాద్ వంటి నాయకులు అరెస్ట్ అయ్యారు.
- రహస్య ఉద్యమంలో కాంగ్రెస్‌లోని జయప్రకాష్ నారాయణ్ వంటి సోషలిస్ట్ సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు. నాయకులు లేని ఆ ఉద్యమం హింసాత్మకంగా మారింది.
- దేశవ్యాప్తంగా హర్తాళ్‌లు, సమ్మెలు, ప్రదర్శనల రూపంలో ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేశారు. శ్రామిక వర్గం కర్మాగారాలను బహిష్కరించింది.
- పోలీసు స్టేషన్లు, పోస్టాఫీసులు, రైల్వే స్టేషన్లు వంటి ప్రభుత్వ ఆస్తులుపై విద్యార్థులు దాడులకు దిగారు.
- టెలిగ్రాఫ్, టెలిఫోన్ తీగలను కోసేశారు. రైల్వే పట్టాలను తొలగించారు.
- ప్రభుత్వ కార్యాలయాలు, వాహనాలు, సైనిక వాహనాలు, రైల్వే బోగీలను తగులబెట్టారు. ఈ సమయంలో మద్రాసు, బొంబాయి, తీవ్రంగా ప్రభావితమయ్యాయి.
- ఉత్తరప్రదేశ్, బిహార్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో బ్రిటిష్ అధికారం కనపడకుండా పోయింది.
- పశ్చిమంలో సతారా, తూర్పులో మేదినిపూర్ వంటి పలు జిల్లాల్లో స్వతంత్ర ప్రభుత్వాలను ప్రకటించారు.
- 1942 – 44 మధ్యకాలంలో మహారాష్ట్రలోని మిడ్నాపూర్ ప్రజలు ''సమాంతర ప్రభుత్వాన్ని'' నెలకొల్పారు. ఈ ఉద్యమం ఫలితంగా 10 లక్షల పౌండ్ల విలువైన ఆస్తులు ధ్వంసం అయ్యాయి.
- 30 మంది పోలీసులు 10 మంది సైనికులు మరణించారు.
- 1943 నాటికి 90,000 మందికి పైగా జైలు పాలయ్యారు.
- పోలీసుల కాల్పుల్లో 1000 మందికి పైగా చనిపోయారు.
- అనేక ప్రాంతాల్లో విమానాల నుంచి ప్రజలపై మెషిన్ గన్నులతో కాల్పులు జరుపమని ఆదేశాలు ఇచ్చారు.



## సుభాష్ చంద్రబోస్ ఐఎన్ఏ

- సుభాష్ చంద్రబోస్ స్వరాజ్య ఉద్యమకారుడు. విప్లవ వాద జాతీయవాది.
- బ్రిటన్ ఎదుర్కొంటున్న కష్ట సమయాన్ని సుభాష్ చంద్రబోస్ మంచి అవకాశంగా భావించి భారత స్వాతంత్ర్యం అత్యంత ప్రాధ్యాన్యత గల అంశమని, బ్రిటిష్ పాలకులను తరిమి వెయ్యడానికి జపాను వాళ్ల సహాయం తీసుకోవాలని అతడు భావించాడు.
- ఈ విషయంలో బోసుతో గాంధీజీ ఏకీభవించలేదు.
- జపనీయులు భారతదేశానికి విముక్తి దాతలు కాలేరని గాంధీజీ భావించాడు.
- సుభాష్‌చంద్రబోస్ రహస్యంగా జర్మనీకి అక్కడి నుంచి జపానుకు వెళ్లి 1942లో రాస్ బిహారిబోస్ సహకారంతో బర్మా, మలయా, దేశాల్లో బ్రిటన్‌ను జపాన్ ఓడించినపుడు బందీలుగా తీసుకున్న బ్రిటిష్ సైన్యంలోని వాళ్లతో ''భారతీయ జాతీయ సైన్యం'' (INA)ను స్థాపించాడు.
- ఐఎన్ఏ లో 60,000 మంది సైనికులు ఉన్నారు. ఐఎన్ఏలోకు జపాన్ సహాయం లభించింది.
- 1943, అక్టోబర్ 21న సుభాష్‌చంద్రబోస్ సింగపూర్‌లో స్వతంత్ర భారత (అజాద్ హింద్) తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
- 1944 మార్చి 18న ''ఛలో ఢిల్లీ'' నినాదంతో ఐఎన్ఏ బర్మా సరిహద్దులు దాటి భారత్‌లో ప్రవేశించింది.
- 1944 మార్చిలోనే ఐఎన్ఏ కోహిమాలో భారత జెండాను ఎగురవేశారు.
- 1944–1945 శీతాకాలంలో బ్రిటన్ ప్రతిఘటనకు దిగడం, రెండో ప్రపంచ యుద్ధంలో అంతిమంగా జపాన్ ఓడిపోవడంతో ఐఎన్ఏ కుప్పకూలింది.
- బ్యాంకాగ్ నుంచి టోక్యోకు 1945, ఆగస్టు 23న విమాన ప్రయాణం చేస్తుండగా జరిగిన ప్రమాదంలో బోస్ చనిపోయాడని చెబుతారు.

## విప్లవవాద సంస్థల యుగం

- 1940 తరువాత ఈ సంఘాల కార్యకలాపాలు ఊపందుకున్నాయి.
  కమ్యూనిస్టు పార్టీ　కార్మిక సంఘాలు
  మహిళా సంఘాలు　కిసాన్ సభ
  దళిత సంఘాలు

**ఈ సంఘాలు నిర్వహించిన కార్యక్రమాలు :**

- వడ్డీ వ్యాపార సంస్థలు, కార్మాగార యజమానులు, భూస్వాములు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారు.
- స్వతంత్ర భారతంలో అణగారిన వర్గాల ప్రయోజనాలకు సరైన చోటు కల్పించాలని, వాళ్ల కష్టాలు అంతం కావాలని సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని కోరుకున్నాయి.
- బ్రిటిష్ పాలకులు అంతిమంగా దేశం వదిలి వెళ్లడానికి సహకరించింది.
- తూర్పు భారతదేశంలోని సంఘ బహిష్కృతులు, కార్మికులు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

**1940ల్లో జరిగిన ఉద్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన వారు**

మలబారులోని కౌలు రైతులు
తెలంగాణలోని కౌలు రైతులు
తెలంగాణలోని వెట్టి కులాలు
పరాధీన సాగుదారులు

- అఖిత భారత కిసాన్ సభ, అఖిల భారత ప్రజానాట్య మండలి, అఖిల భారత విద్యా సంఘం వంటి మేధావి విద్యార్థి సంస్థల్లో చురుకుగా ఉన్న కమ్యూనిస్టులు ఈ ఉద్యమాలు నడిపించారు.

**స్వాతంత్ర్య విభజన దిశగా**

- దేశ వాయవ్య, తూర్పు ప్రాంతాల్లో ముస్లింలకు స్వతంత్ర రాష్ట్రాలు కోరుతూ 1940లో ముస్లింలీగ్ తీర్మానం చేసింది.
- 1920–30 మధ్య హిందూ–ముస్లింల మధ్య జరిగిన ఘర్షణల దృష్ట్యా ముస్లింలీగ్ 1930 నుంచి తమను ప్రత్యేక జాతిగా ప్రకటించుకుంది.
- 1937లో రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో తాము అల్ప సంఖ్యలో ఉన్నామని, ప్రజాస్వామ్య దేశంలో తమది ఎప్పటికీ ద్వితీయ స్థానమే అవుతుందని ముస్లింలీగ్ భావించింది.
- 1937లో ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్–ముస్లిం లీగ్ కలిసి, ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న తమ కోరికను కాంగ్రెస్ తిరస్కరించడం కూడా ముస్లిం లీగ్‌లో అభద్రతా భావానికి కారణమైంది.
- 1930లో ముస్లిం ప్రజలను సమీకరించడంలో కాంగ్రెస్ విఫలం కావడం వల్ల కూడా ముస్లింలీగ్ బలపడింది.
- 1940లో కాంగ్రెస్ నాయకులు జైల్లో ఉన్నప్పుడు మరింత ప్రజా మద్దతు కూడగట్టుకోవడానికి ముస్లిం లీగ్ కృషి చేసింది.
- 1945లో 2వ ప్రపంచయుద్ధం జరిగిన తర్వాత భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చే విషయంపై బ్రిటిషు ప్రభుత్వం కాంగ్రెస్–ముస్లింలీగ్‌లతో సంప్రదింపులు మొదలు పెట్టింది. కానీ తానే ఏకైక ప్రతినిధిని అని ముస్లింలీగ్ చెప్పుకోవడంతో ఈ సంప్రదింపులు విఫలం అయ్యాయి. 1946లో రాష్ట్రాలకు ఎన్నికలు జరిగాయి.
- ఈ ఎన్నికల్లో సాధారణ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ చాలా వరకు విజయాలు సాధించింది.

**ప్రత్యేక పాకిస్థాన్ కావాలని ముస్లింలీగ్ పట్టుబట్టింది.**

- క్యాబినెట్ మిషన్ ప్లాన్ విఫలం కావడంతో ముస్లింలీగ్ పాకిస్థాన్ కోసం 1946, ఆగస్టు 16న ''ప్రత్యక్ష కార్యాచరణ దినం'' ప్రకటించింది.
- కలకత్తాలోని హిందూ ముస్లింల మధ్య అల్లర్లు మొదలయ్యాయి.
- 1947లో వైస్రాయ్‌గా నియమితుడైన లార్డ్ లూయిస్ మౌంట్ బాటన్ ముస్లింలీగ్, కాంగ్రెస్ పార్టీల మధ్య విబేధాలను పరిష్కరించలేక భారతదేశాన్ని భారత్ – పాకిస్థాన్‌లుగా విభజిస్తున్నట్లు ప్రకటించాడు.
- 1947, ఆగస్టు 14న పాకిస్థాన్ తన స్వాతంత్ర్య దినంగా జరుపుకోగా, 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్య పొందింది.
- దేశ విభజన తర్వాత జరిగిన అల్లర్లలో లక్షలాది ప్రజలు చనిపోయారు.

## ప్రాక్టీస్ బిట్స్

**1. త్రిపీతకాలపై వ్యాఖ్యానమైన విసుద్ధిమగ్గ గ్రంథ కర్త?**
1) ఆచార్య నాగార్జునుడు
2) బుద్ధపాలితుడు
3) సిద్ధ నాగార్జునుడు
4) బుద్ధ ఘోషుడు

**2. బుద్ధుడి పూర్వజన్మలైన బోధిసత్వుల గురించి తెలియజేసే గ్రంథాలేవి?**
1) అభిధమ్మపీతకం　2) వినపీతకం
3) జాతక కథలు　4) మిళింద పన్హా

**3. బౌద్ధ సమావేశాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**

| సమావేశం | నగరం |
|---|---|
| 1. మొదటి బౌద్ధ సమావేశం | ఎ. రాజగృహం |
| 2. రెండో బౌద్ధ సమావేశం | బి. పాటలీపుత్రం |
| 3. మూడో బౌద్ధ సమావేశం | సి. వైశాలి |
| 4. నాలుగో బౌద్ధ సమావేశం | డి. కుందలవనం (కశ్మీర్) |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
3) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి
4) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ

**4. కింది వాటిలో బుద్ధుడి జీవితంలో జరిగిన సంఘటనల చిహ్నాలకు సంబంధించి సరైన జత కానిది గుర్తించండి.**
1) జ్ఞానోదయం–బోధి వృక్షం
2) జననం– తామాపుష్టం
3) తొలి బోధన–ధర్మ చక్రం
4) మరణం– చైత్యం

**5. బౌద్ధ మతానికి మూలమైన వేదాంత సూత్రాలు కింది ఏ గ్రంథంలో కనిపిస్తాయి?**
1) వినయపీతక
2) సుత్త పీతక
3) జాతక కథలు
4) అభిధమ్మ పీతక

**6. మహావీరుడి బోధనలను అనుసరించేవారిని మొదట ఏ పేరుతో పిలుస్తారు?**
1) జైనులు　2) అరిహంత్‌లు
3) కేవలన్‌లు　4) నిగ్రంథులు

**7. కింది వాటిలో సరైన జతను గుర్తించండి.**
ఎ. ప్లసుక–శతపథ బ్రహ్మణం ప్రకారం వరి నాట్లు వేసి పండించడం
బి. స్వస్థిక– వరిని వర్షాకాలంలో అరవై రోజుల్లో పండించడం
సి. కుసుదిన్– అప్పు తీసుకున్న వ్యక్తి
డి. శతమాన– బ్రాహ్మణులకు గౌరవంగా ఇచ్చే బంగారు కానుక
1) ఎ, బి　2) ఎ, బి, సి, డి
3) ఎ, సి　4) ఎ, సి, డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 3 | 3. 2 | 4. 4 |
| 5. 4 | 6. 4 | 7. 2 | |